అక్రమంగా తరలిస్తున్న నగదు పట్టివేత

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం బద్వేల్ క్రాస్ రోడ్ ఎన్నికల చెక్ పోస్ట్ వద్ద మంగళవారం అక్రమంగా తరలిస్తున్న 7 లక్షల 58 నగదును పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా పొదలకూరు సిఐ రాంబాబు మాట్లాడుతూ ఎన్నికలు కూడా అమల్లో ఉన్నందున ఎటువంటి పత్రాలు లేకుండా కారులో నగదు తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ అజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మస్తాన్, కానిస్టేబుల్ అరుణ్ తదితరులు ఉన్నారు. ఎన్నికల కమిషనర్ ఆఫ్ ఇండియా ఎన్నికల కోడ్ గ్రామంలో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 27, మార్చి - 2024 4 పేజీలు

ప్రచార అనుమతులు తప్పనిసరి

రాజకీయ పార్టీలకు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నియమావళిని అనుసరించి రాజకీయపార్టీలు అభ్యర్థులు ప్రచార అనుమతులు తప్పక తీసుకోవాలని కలెక్టర్, జిల్లాఎన్నికల అధికారి ఎం.హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు.సమావేశాలనిర్వహణ,మైక్ సెట్టింగ్, ఆయాపార్టీల తాత్కాలిక కార్యాలయాల ఏర్పాటు, వాహనాల వినియోగం, ప్రదర్శనలు, అందులోఉపయోగించే లౌడ్ స్పీకర్లు,వీధి సమావేశాలు, గాలిబెలూన్లఏర్పాటు, అంతర జిల్లాల ప్రచార వాహనాలు, బ్యారికేట్ల ఏర్పా టు,మైకులు లేకుండా ఏర్పాటు చేసే సమావేశాలుఇంటింటి లేదా గడప గడప ప్రచారం చేయడానికి ఆయా నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్అధికారి నుంచి అనుమతి తప్ప నిసరిఅని తెలిపారు. కరపత్రాల పంపిణీ, జెండాలు, బ్యానర్ల ఏర్పాటు, వాల్ పోస్టర్లు అతికించుట,హోర్డింగ్‌ల ఏర్పాటుకు అనుమతులు తప్పక తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పత్రికా ప్రకటనలు, స్టిక్కర్లు అతికించుట, సాంస్కృతిక కార్యక్రమాలు తదితం ఏ కార్యక్రమం అయినా ప్రచారంలో భాగంగానే పరిగణిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈప్రకటనలో తెలిపిన ప్రతి అంశానికి ఆయాప్రాంతాల ఎన్నికల అధికారి అనుమతి పత్రం తప్పక కలిగి ఉండాలని, సంబంధిత అధికారులు అడిగినపుడు సమర్పించాలని, అలా చేయకపోతే ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని తెలిపారు.

ఎమ్మెల్యే 123 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించింది నిజం కాదా?

- డ్రగ్స్, గంజాయి మాఫియాకి అడ్డాగా మార్చిన ఎమ్మెల్యే
- కావలిలో పెట్రేగిపోతున్న అల్లరి మూకలు
- ఎవరు నిజాయితీ పరులో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం
- కావలి టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : 123 ఎకరాల ప్రభుత్వ భూమిని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, వారి అనుచరులు ఆక్రమించింది నిజం కాదా? అని కావలి టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ప్రశ్నించారు. మంగళవారం కావలి టీడీపీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణం లేని కావలి ని ప్రస్తుతం చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు పనిచేసిన ఎమ్మెల్యే లు ప్రజల కోసం పనిచేసారని, నువ్వు దోపిడీ చేసి దోచుకోవడానికే పనిచేసావని విమర్శించారు. ప్రజ ల్లో కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి అనే మాట వినబడితే మండిపడుతున్నారని, ఎందుకయ్యా ఆయన దోచుకోవడానికా? అని అంటున్నారని అన్నారు. కమల్ హాసన్ ను మించిన నటన మన ఎమ్మెల్యే ప్రదర్శిస్తున్నారని, దెయ్యాలు వేదాలు వల్లించిన విధంగా ఎమ్మెల్యే మాటలు ఉన్నాయ న్నారు. రాజకీయాల్లోకి నువ్వు రాకముందే నాకు అన్నవరం క్వారీ ఉందని గుర్తు చేశారు. నేను టీడీపీ అభ్యర్థిని అని ప్రకటించిన వెంటనే నువ్వు చేసిన అవినీతి ఎక్కడ బయట పడుతుందో అని నాపై విమర్శలు చేయించడం మొదలు పెట్టావన్నారు. ఎన్టీఆర్ విగ్రహం కూల్చివేత, పైలాన్ ధ్వంసం, దోపి డీలు, అక్రమాలు చేసిన నువ్వు రౌడీవా లేక నేను రౌడీనా అని ప్రశ్నించారు. పెయిడ్ ఆర్టిస్ట్‌లతో ఎన్ని వార్తలు పెట్టించినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. డ్రగ్స్, గంజాయి మాఫియాకి అడ్డాగా కావలిని మార్చారని ఎమ్మెల్యేపై మండిపడ్డారు. మా పార్టీలో చేరడానికి పెద్ద ఎత్తున మీ పార్టీ వాళ్ళే రాబోతున్నారని, నీ గురించి తెలిసి అందరూ జారుకుంటున్నారన్నారు. నా క్వారీకి రూ.143 కోట్లు ఫైన్ వేయడంతో అధికారులకు కోర్టు చీవాట్లు పెట్టిన సంగతి మీకు తెలియదా? అన్నారు. కోర్టు ఉత్తర్వులను తెలుసుకొని కూడా వక్ర బాష్యం చేస్తూ నిందలు వేయడం సరికాద న్నారు. ఎమ్మెల్యే నిజమైన పాతవూరు బిడ్డవైతే 123 ఎకరాల భూమిని నువ్వు, నీ అనుచరులు ఎలా ఆక్రమించుకుంటారని ప్రశ్నించారు. నీ అండతో అల్లరి మూకలు పేట్రేగిపోతున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. నేను ముందుగా 9.47 ఎకరాలు, తరువాత మరో 12 ఎకరాలు క్వారీ కోసం అనుమతి తీసుకోవడం జరిగిందన్నారు. నా సొంత వాటికి కాకుండా క్వారీ నుండి కంకర ప్రభుత్వ పనులకు తోలడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి నేను ఎలాంటి బాకీ లేన్నన్నారు. నేనేమైనా ప్రభు త్వానికి కట్టవలసి ఉంటే నిరూపించాలన్నారు. ప్రభుత్వమే నాకు

2

జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-ఉదయగిరి : రానున్న సార్వత్రిక ఎన్నికలకు ప్రతిష్టమైన చెక్ పోస్టుల ఏర్పాటు పరిశీలనపై జిల్లా ఎస్పీ డాక్టర్ కే తిరుమలేశ్వర్ రెడ్డి ఉదయగిరి సీఐ సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం ఆయన సిఐ సర్కిల్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 18 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామన్నారు. వాటి ఏర్పాటు పర్యవేక్షణకు 26 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ఏర్పాటు చేసి ఇప్పటికే తనిఖీలు చేపట్టేందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. అందులో భాగంగా ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని చెక్ పోస్టులను తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల గిరిబాబు ఎస్ఐ లు కర్నాటి ఇంద్రసేనారెడ్డి వరికుంటపాడు ఎస్ ఐ తిరుపతయ్య దుత్తలూరు ఎస్ ఐ ఉమామహేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

మతసామరస్యానికి పెట్టింది పేరు నెల్లూరు - విజయసాయి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పట్టణానికి చెందిన వ్యాపారవేత్త, మదీనావాచ్ కంపెనీ అధినేత ఇంతియాజ్ వైసీపీకి మద్దతు ప్రకటించడం సంతోషంగా ఉందని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైసీపీ పార్ల మెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు.ఈ మేరకు ఇంతియాజ్ ఆహ్వానం మేరకు మంగళవారం శాంతి నగర్‌లోని ఆయన నివాసానికి కలిసివెళ్లారు. ఆయనతో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీకిమద్దతు ఇస్తున్న ఇంతియాజ్ భవిష్యత్‌లో తమ పార్టీలో చేరుతారని భావిస్తున్నామన్నారు. ఆయనకు సాదరంగా ఆహ్వానం పలుకు తున్నామన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన ఖలీల్ అహ్మద్ కు అవకాశం కల్పించి సీఎం జగన్ ముస్లింలకు ఇస్తున్న ప్రాధాన్యతకు అద్దం పడుతోందన్నారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగాముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన ఏడు మందికి ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబెట్టిన ఘనత వైఎస్సార్సీపీ కే దక్కుతుందని అన్నారు. మత సామరస్యానికి నెల్లూరు పెట్టింది పేరని, నెల్లూరులో విభిన్న మతాలు,కులాలకుచెందిన వ్యక్తులు సోదరభావంతో ఒకరికొకరు తోడుగా జీవనం సాగిస్తుంటారన్నారు. రాష్ట్రంలోఅన్ని కలాలు, మతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో సీఎం జగన్ సోషల్ఇంజనీరింగ్ తుచతప్పకుండా పాటిస్తున్నారన్నారు. సోషల్ఇంజనీరింగ్ పాటించడం ద్వారా వెనుకబడిన వర్గాలప్రజలకు అవకాశాలకు అందిపుచ్చుకునేందుకు, ఆర్థికంగా రాజకీయంగా, సామాజికంగా సమానంగాఅభివృద్ధి చెందుతారన్నారు. గతంలో సీఎం జగన్ ఇంతియాన్ పేరు పరిగణలోకి తీసుకున్నారని, ఆయన పార్టీలో చేరిన అనంతరం సరైన గుర్తింపు లభిస్తుందని, ఉన్నత పదువుల ఆధిరోహిస్తారని అన్నారు. అన్ని కులాలకు, మతాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజాసేవచేయాలని ఆశిస్తున్నాననిఅన్నారు.కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్, మేయర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ బకాయిలను రాబట్టండి :ఎస్ఈ వి.విజయన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విద్యుత్ భవన్‌లో జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్తోటెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ మాట్లాడుతూ రెవెన్యూ వసూళ్లనువేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రెవెన్యూ బకాయిలు ఎక్కువగా ఉన్న సెక్షన్స్ కు నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. నోడల్ ఆఫీసర్స్ ప్రతి రోజు వారికి నిర్దేశించిన సెక్షన్స్‌లో కలెక్షన్స్ మానిటరింగ్ చేసి రెవిన్యూ బకాయిలను రాబట్టాలని తెలిపారు. టెలికాన్ఫరెన్స్ నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్క సెక్షన్ ఆఫీసర్ వారి వారి నియోజకవర్గాల్లో ఉన్నటువంటి పోలింగ్ బూత్లకు సెక్షన్ ఆఫీసర్ స్వయంగా వెళ్లి పర్యవేక్షించి వెంటనే రిపోర్టును సెంట్రల్ ఆఫీస్కి పంపించాలని ఆదేశించారుమన సంస్థ వినియోగదారునికి 30 రోజులు విద్యుత్ ఇచ్చి తర్వాతనే విద్యుత్ బిల్లులు అడుగుతున్నామని కాబట్టి రెవెన్యూ వసూళ్లలో ఎవరు అలసత్వం ప్రదర్శించవద్దని రెవెన్యూ వసూళ్లు రాబడితేనేసంస్థమనుగడసాధిస్తుందని తెలిపారు. ఒక యూనిట్ దాదాపు 12 రూపాయలు చెల్లించి విద్యుత్ కొనుగోలు చేస్తున్నామని డబ్బులు ముందుగాచెల్లిస్తేనే మనకు పక్క రాష్ట్రాల నుంచి కానీ గ్రిడ్ నుండి కానీ విద్యుత్తును తెచ్చుకోగలమని కాబట్టి ప్రతి ఒక్క అధికారి మరియు సిబ్బంది తన బాధ్యతగా రెవిన్యూ వసూళ్లను పెంచాలని తెలిపారు. అలాగే పంచాయతీలకు కూడా నిధులు విడుదలయ్యాయని వారిని సంప్రదించి మనకు రావాల్సిన బకాయిలు రాబట్టుకోవాలని అధికారులను ఆదేశించారు.వేసవి తీవ్రతరం కావడంతో విద్యుత్ వినియోగం పెరిగిందని సరఫరాల అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా దృష్టి సారించాలని కాలిపోయిన నియంత్రికలను నిర్దేశిత వ్యవధిలోమరమ్మత్తులుచేసిసిద్ధంగా ఉంచుకోవాలని అధికారులనుఆదేశించారు.కాలిపోయిననియంత్రికలను జాప్యం లేకుండా తక్షణమే మరమ్మత్తులు చేసి అందచేయాలని అల సత్యం ప్రదర్శిస్తే సహించబోనని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలో వర్క్ ఆర్డర్స్పెండింగ్లో ఉన్నాయని వాటిని నెలాఖరి లోపల క్లోజ్ చేయాలని తెలిపారు లేనిచో సంబంధిత అధికారుల నుండి రికవరీ చేస్తామని

2

ప్రభుత్వ భూమిని ఆక్రమించింది నిజం కాదా?

(మొదటి పేజీ తరువాయి)

బాకీ ఉందని, ఎవరినైనా తీసుకొని వస్తే నీ లెక్కలు, నా లెక్కలు తేల్చుకుందామన్నారు. మీ ముఖ్యమంత్రి తలచుకున్నా నాపై కేసు పెట్టలేకపోయారంటే నా నిజాయితీ ఏమిటో అర్థం చేసుకోవలన్నారు. కావలి లో పోటీ చేసే అర్హత నీకు లేదన్నారు. రైల్వే ట్రాక్ వద్ద ఉన్న భూమి నీ అనుచరులు అమ్మితే నేను కొన్నానని, దానిలో ఎలాంటి ప్రభుత్వ భూమి లేదని తెలిపారు.. నీ మీద 7 కేసులు ఉన్నాయని, 2014లో నువ్వు ఇచ్చిన నకిలీ మద్యంతో కొంతమంది బలయ్యారని ఆవేదన వ్యటం చేశారు. కావలి 420 నువ్వే అని ఎన్నికల కమిషన్ కు నువ్వు ఇచ్చిన కేసుల వివరాలలోనే ఉందని విమర్శించారు. విద్యాలయంలో మద్యాన్ని దాచిపెట్టిన ఘనుడు ఎమ్మెల్యే అని అన్నారు. లారీలు ఉండేది రోడ్డు మీద తిరగడానికి, వాటికి టాక్సలు చెల్లిస్తున్నామని అన్నారు. సేవ చేయడంలో పోటీ పడదామని తెలిపారు. ఎవరు నిజాయతీ పరులో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో కావలి ప్రజలు నిన్ను తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కావలి టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, రూరల్ మండల ఎన్నికల కన్వీనర్ కండ్లగుంట మధుబాబు నాయుడు, బోట్లగుంట శ్రీహరి నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, నియోజకవర్గ యువత అధ్యక్షులు పూడిపర్తి మురళి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు అక్కిలగుంట సూర్యప్రకాష్, శ్రీధర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, భోగ్యం కిషోర్ రెడ్డి, ముస్లిం నాయకులు హాజరత్, చిట్టాబత్తిన మాల్యాద్రి, వల్లూరి వెంకట కిరణ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెవెన్యూ బకాయిలను రాబట్టండి :ఎస్ఈ వి.విజయన్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు.పీఎం సూర్యగ్రహ పథకాన్నిఆన్లైన్లో నమోదు చేసుకోని వినియోగించుకోవాలన్నారు. ఇంటిపైన నిర్దేశించినవిధంగా సోలార్ ఫలకలు అమర్చుకుంటేవాటి ద్వారా300 యూనిట్లువరకు విద్యుత్ వాడుకోవచ్చు అన్నారు. వీటిపై సబ్సిడీ రుణం అందిస్తున్నట్లు వివరించారు. ట్రాన్స్ఫార్మర్ల మెయింటెనెన్స్ కచ్చితంగా చేయాలన్నారు. ఎక్కడైనా పోల్స్ కు క్రీపర్స్ అల్లుకొని ఉంటే వెంటనే క్లియర్ చేయాలని తెలిపారు.డిసిలిస్టుక్కాగా చేయాలని లేనిచో చర్యలు తప్పవని తెలిపారు. డి.సి.లిస్ట్ గడువు లోగా పూర్తి చేసి రెవిన్యూ కార్యాలయానికి పంపని యెడల వారికి షోకాజ్ నోటీస్ లు జారిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ఆఫీసర్ మురళి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కొనసాగేందుకు ప్రతి ఒక్కరూసహకరించాలి

మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి

విశాలాంధ్ర -నెల్లూరు : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం స్వర్ణయుగం దిశగా సాగుతోందని, ఇలాంటి సంక్షేమ పాలన కొనసాగేందుకు మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.మంగళవారం మర్రిపాడు మండలం ఏపిలగుంటలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ కాలంలో విద్యాభివృద్ధి కోసం ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని తీసుకొచ్చారని, దీంతో గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులెందరో చదువుకున్నారన అన్నారు. ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫీజు రీయంబర్స్ మెంట్ తోపాటు విద్యావ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.రాష్ట్రంలో రైతన్నల కోసం సాగునీటి ప్రాజెక్ట్ ల విషయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి భవిష్యత్తును ఆలోచించి నిర్ణయాలు తీసుకునే వారని, ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబునాయుడు వెలిగొండ ప్రాజెక్టు ఏర్పాటుకు రెండుసార్లు శిలాఫలకాలు వేసి కూడా పనులు చేయలేకపోయారని, 2004లో ముఖ్యమంత్రి అయిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి మెట్ట ప్రాంతాల వారి కోసం వెలిగొండప్రాజెక్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు.ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి ఇటీవలే ప్రారంభించి సాగునీటిని అందచేయడం జరిగిందని, ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల మన ప్రాంతానికి పెద్దగా ఉపయోగం ఉండదని తెలపడంతో సోమశిల హైలెవల్ కెనాల్ పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ ప్రాజెక్టు పనులు సాగుతున్నాయని, దీని ద్వారా సోమశిల జలాశయం నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని, రానున్న రెండు, మూడు సంవత్సరాల్లో ఇది పూర్తయి ప్రతి ఒక్కరికి సాగునీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసేందుకు మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు రానున్నఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్ రెడ్డిలను అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు.

ఘనంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

-రాబోవు ఎన్నికల్లో 1994 టీడీపీ ఫలితాలు పునరావృతం అవ్వడం ఖాయం

- సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని అఖండ మెజార్టీతో గెలిపించుకుందాం

విశాలాంధ్ర - మనుబోలు : మనుబోలు మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో మంగళవారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కొమ్మలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మనిమాల శ్రీనివాసుల రెడ్డి, మన్నెమ్మల భాస్కర్ రెడ్డి, మనిమాల ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేకును టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కట్ చేసిన టీడీపీ మండల అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, సూరిశెట్టి నాగేశ్వరావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తల సంబరాలు అంబరాన్ని అంటాయి, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయమన్నారు. ఆయన విజయానికి ఈ 48 రోజులపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలందరూ కలిసి కట్టుగా సమిష్టిగా కృషి చేయాలన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఒక సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డితోనే సాధ్యంన్నారు. వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని చిత్తుగా ఓడించి ఇంటికి సాగనంపేందుకు సర్వేపల్లి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క పసుపు సైనికుడు పోరాడి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని విజయంలో భాగ్యస్వామ్యం కావాలి ఆ భగవంతుని చల్లని ఆశీస్సులు, కరుణ కటాక్షాలతో, నిండు నూరేళ్లు, అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో పెద్దలు సోమిరెడ్డి ఎప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర్ రెడ్డి, భత్వాచల్ రెడ్డి కొండ్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, రఘురాం రెడ్డి ,ఉడత హరి, చంద్రమోహన్, కందల పెంచలయ్య, దినకర్ యాదవ్ ,భాస్కర్ యాదవ్, కందల మనోహర్, గుమ్మ శ్రీనివాస్ యాదవ్, నాయకులు, సోమిరెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నా.. నోరు అదుపులో పెట్టుకో.. - టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లా డాలనివేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై నోరు పారేసుకుంటే తగిన బుద్ధి చెబుతామని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారుమహిళ అని కూడా చూడకుండా నోటికొచ్చినట్లు మాట్లాడతావా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 11వ డివిజన్లో పలు ప్రాంతాలలో ఆయన ఇంటింటికి తిరిగి మాజీ మంత్రి పొంగూరు నారాయణని గెలి పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడారుఆడవారితో పెట్టు కుంటే రాజ్యాలే కూలిపోయాయనిఅది తెలుసుకునిఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డిఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరిం చారువైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నన్ని రోజులు వేమిరెడ్డి దంపతులను పొగిడిన ప్రసన్న ఇప్పుడు తిట్టడం దారుణం అన్నారు. ఓటమి భయంతోనే ప్రసన్న కుమార్ రెడ్డి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రశాంతి రెడ్డి ఎవరనే విషయం తెలిసి కూడా ఆమెపై విమర్శలు చెయ్యడం ప్రసన్న దిగజారుడు రాజకీయాలకి నిదర్శనం అన్నారు. ఇంకోసారి ప్రశాంతి రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బెంగళూరు, హైదరాబాద్ చెన్నైలో నువ్వు చేసిన రాసలీలలు బయటపెడతామని కోటంరెడ్డి హెచ్చరించారుసొంత కుటుంబ సభ్యులు కూడా ప్రసన్న మాట్లాడే మాటలువినిఅసహ్యించుకుంటున్నారనిఆగ్రహం వ్యక్తం చేశారు. సిటీ నియోజకవర్గంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వెల్లడించారు గొడదేటి నాగేంద్ర, రేఖ బాబు, దశహ్య,నాగరాజున్, నారాయణ, సునీల్, లక్ష్మీహ్య, గోరంట్ల భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కార్యాచరణ :కలెక్టర్ హరి నారాయణన్



విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: రానున్న వేసవి తీవ్రత దృష్ట్యా జిల్లాలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కార్యాచరణను ముందుగానే రూపొందించు కోవాలని కలెక్టర్ హరి నారా యణన్ఇంజనీరింగ్అధి కారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యా లయంలో సోమశిల, కండలేరు జలాశయాల్లో నీటి నిల్వలు, వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేపట్టాల్సిన చర్యలపై వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా ్లడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో వేసవికాలంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఇప్పటినుంచే అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. నెల్లూరు, బుచ్చిరెడ్డిపాలెం, కందుకూరు, కావలి, ఆత్మకూరు మున్సిపాలిటీల్లో రానున్న మూడు నెలల వరకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులలో నీటి నిల్వలు ఉన్నాయని, ఎప్పటికప్పుడు నీటి నిల్వలను పరిశీలిస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటిని నిల్వ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లకు సూచించారు. గ్రామాల్లో పనిచేయని బోర్లను మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. సోమశిల, కండలేరు జలాశయాల్లో ఉన్న నీటి నిల్వల్లో జిల్లా ప్రజలకు తాగునీటి అవసరాలకుసరిపడనీటి నిల్వలుఉంచుకోవాలని,అందుకనుగుణంగాప్రత్యేకకార్యా చరణరూపొందించుకోవాలని ఇంజనీరింగ్అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయతీ శాఖల ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి తాగునీటికి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు సకాలంలో చేపట్టాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్, ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, ఇరిగేషన్, తెలుగు గంగ ప్రాజెక్టు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు కృష్ణమోహన్, రమణారెడ్డి, ఎస్.కె మర్దన్ అలీ, సోమశిల ప్రాజెక్టు ఈఈ శ్రీనివాసరావు, మున్సిపల్ ఈఈ సంజయ్, పలువురు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

నెల్లూరును అభివృద్ధి చేసుకోవాలి

- ప్రజల్ని అభ్యర్థించిన రమాదేవి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు నగరం16వ డివిజన్‌లోని ఆంధ్ర బ్యాంక్ సెంటర్ బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి పాల్గొన్నారు. ముందుగా రమాదేవికి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి... నారాయణ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటు వేసి. ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా పొంగూరు నారాయణలను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం పొంగూరు రమాదేవి మీడియాతో మాట్లాడారు. ఏ డివిజన్‌కెళ్లినా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. నారాయణ చేసిన ప్రతీ అభివృద్ధిని ప్రజలెవరూ మరచిపోలేదన్నారు. మళ్లీనారాయణవస్తేనేనెల్లూరు అభివృద్ధిజరుగుతుందనితప్పకుండా గెలిపించుకుంటామనిఆ బాధ్యత మాపై ఉందని ప్రజలు అంటుండడం నిజంగాచాలాఆనందంగాఉందన్నారు 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి ఖాయమన్నారు. నారాయణ వస్తేనేఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్, నిరుపేదలందరికి ఇళ్లు సమస్యలన్నీ పూర్తవుతాయన్నారు. దోమలు లేని నగరంగా తీర్చిదిద్దమే నారాయణ లక్ష్యమన్నారు. ఎంపీగా ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా నారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని రమాదేవి ప్రజల్ని అభ్యర్థించారు.

కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిద్దాం - ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:బుచ్చిరెడ్డిపాలెంలో వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానుల మధ్య బహిరంగ సభ ఘన విజయం సాధించింది. రేబాల నుంచి ఘనంగా ప్రారంభమైన బైక్ ర్యాలీ వేదిక వరకు సాగింది. ముందుగా రేబాలకు చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు నాయకులు, కార్యకర్తలు, అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం నెల్లూరు ఎంపీ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిగారు, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రచార రథంపై ముందు వందల బైకులు సాగుతుండగావేమిరెడ్డి దంపతులు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం బుచ్చిరెడ్డిపాలెంలోని సభా వేదిక వద్దకు చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు, మాజీ మంత్రి, నెల్లూరు సిటీ అభ్యర్థి పొంగూరు నారాయణ, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, దినేష్‌రెడ్డి గార్లకు.. నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూతనపై నమ్మకంతో కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీలో చేరిన వారు.. కొత్తవారు, పాత వారు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి పనిచేయాలని సూచించారు. ఇంత పెద్ద సభను ఏర్పాటు చేసిన మురళీకృష్ణ, శీనయ్యలను ప్రత్యేకంగా అభినందించారు. పార్టీలో చేరుతున్న వారు తనకు మద్దతుగా నిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇక్కడ పాత కొత్త అనేది ఏమీ లేదని, అందరూ సమానమేనని, ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తేనే మనం విజయం సాధించగలమని చెప్పారు. భవిష్యత్తులోనూ పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడాలని, రాష్ట్రంలో చంద్రబాబునాయుడిని గెలిపించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేగా ప్రశాంతిరెడ్డి, ఎంపీగా తాను గెలిస్తే కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతామని స్పష్టం చేశారు. ప్రజలు మా వద్దకు రావాల్సిన అవసరం లేదని, తామే సేవకులుగా ప్రజల వద్దకు వస్తున్నామన్నారు. ప్రతి మండలంలో కార్యాలయాలు ఏర్పాటు చేసి అందరికీ అందుబాటులో పాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏటూరు శివరామకృష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఎంవీ శేషయ్య, సూరా శ్రీనివాసులురెడ్డి, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, కాలంశెట్టి కిషోర్, ఎన్. వీరప్రసాద్, కొండ తదితరులు పాల్గొన్నారు.

సమిష్టిగా కృషి చేద్దాం.విజయం సాధిద్దాం : కాకర్ల సురేష్

విశాలాంధ్ర -కొండాపురం :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి సమిష్టిగా కలసి పనిచేసి విజయం సాధిద్దామని ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సురేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బొమ్మ రాజు చెరువు సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళ వారం ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో కొండాపురంమండల కన్వీనర్ మారెళ్ళపల్లి ఓంకారం అధ్యక్షతన క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరి వెంకటాద్రి నేతృత్వంలో 5 మంది యూనిట్ ఇన్చార్జీలు 47మంది బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకొని ఓటర్లకి దగ్గర కావాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు కి ఎన్నికల సంఘం వచ్చే నెల 15 వరకు అవకాశం ఇచ్చిందని ఈ అవకాశాన్ని బూత్ కన్వీనర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జరగనున్న 48 రోజులు అత్యంత కీలకమని ఈ సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీ కార్యాలయం నుండి మేనేజర్ మరియు ఇతర సిబ్బంది అందుబాటులో ఉంటామని ఎవరికి ఎలాంటి సందేహాలు, ఎదురైన తెలియపరచాలన్నారు. బూతు కన్వీనర్లు అందరికీ ఓటర్ల లిస్టు తో పాటు రెండు టీ షర్టు రెండు టోపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ ప్రసార పాంప్లెట్లు సూపర్ సిక్స్ క్యాలెండర్ తెలుగుదేశం పార్టీ సంచితో ఇవ్వడం జరిగింది. విలువైన సమాచారం సేకరించేందుకు తగిన రిజిస్టర్ అందజేశారు.

మండలంలోని జనసేన బిజెపి నాయకులతో కలిసి బూతు కన్వీనర్ కమిటీని ఏర్పాటు చేసుకొని ముందుకు పోవాలన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి విజయానికి తోర్పాటును అందించాలని కోరారు. నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ల అధ్యక్షుడు విశ్రాంతి ఎంపీడీవో బ్రహ్మయ్య క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ బూత్ కన్వీనర్లకు దిశా నిర్దేశం చేశారు. కన్వీనర్లకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి యారం కృష్ణయ్య మాజీ జడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు మాజీ మండల కన్వీనర్లు బొట్లగుంట హరిబాబు తలపనేని లక్ష్మీనారాయణ మాజీ వైస్ ఎంపీపీ పోలినేని చంద్రబాబు నాయుడు సీనియర్ నాయకులు బద్దిపూడి మాచర్ల గద్దె రామకృష్ణ వేముల పాటి మహేష్ కుమార్ దాసరి అశోక్ ఇతర టిడిపి ముఖ్య నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు క్లస్టర్ ,యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

అంబేద్కర్ జయంతి నిర్వహణకు కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని చాకిచర్ల,శ్రీశ్రీ నగర్‌లో రాబోయే అంబేద్కర్ జయంతికి, అంబేద్కర్ యువజన సంగం నూతన కమిటీని గ్రామస్థులు ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సుదర్శి బాస్కరరావుఉపాధ్యక్షుడు సుదర్శి బాలకోటేశ్వరరావు ప్రదాన కార్యదర్శి దన్యాసి మణిరాజ్ సహాయ కార్యదర్శిసుదర్శి నాగేంద్ర బాబు, పలువురుని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి సమిష్టి కృషి, సభ్యుల చొరవతో కార్యక్రమం నిర్వహించాలని గౌరవ అధ్యక్షుడు సుదర్శి భాస్కర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ను తనఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర -నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మర్రిపాడు మండలంలోని జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పి తిరుమలేశ్వర్ రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ . సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 18 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. చెక్ పోస్ట్ ల వద్ద 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు అక్రమంగా తరలిస్తున్న దాదాపు పది కోట్ల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట ఆత్మకూరు సిఐ వేణు, మర్రిపాడు ఎస్సై విశ్వనాథరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యేశ్వర స్వామి, అభ యాంజనేయ స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరులోని మద్దుల మడుగు సమీపంలో వెలసి యున్న మహావిష్ణువు శ్రీఅయ్యప్ప దేవాలయంలో మంగళవారం ప్రత్యేకంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, అభయాంజనేయ స్వామి వార్లకు ఆలయ ప్రధాన అర్చకులు రాము స్వామి వేదమంత్రాల నడుమ వైభవంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కన్నుల విందుగా దర్శించుకోని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గ కార్యని ర్వహణ కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి మంగళవారం సుబ్రమణ్యేశ్వర స్వామికి, క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వాములకు అభిషేకాలు,ప్రత్యేక పూజలు,ప్రతి బుధవారం అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు,ప్రతి శుక్ర వారం ఆది మహలక్ష్మికి ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూజలు,ప్రతి శనివారం మహావిష్ణువుకు ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు వైభవంగా ప్రతి వారం నిర్వహించారు. భక్తులు అభిషేకాలలో,పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివార్ల అమ్మ వార్ల కృపా కటాక్షలకు పాత్రులు కాగలరన్నారు.

రోజుకు రూపాయి నుంచి రెండున్నర రూపాయే !

- ఓటును అమ్మేస్తే వచ్చే మొత్తమిదే..ఓటు అమ్మితే ఐదేళ్ల ప్రగతి అధోగతే

విశాలాంధ్ర - కొండాపురం : సామాన్యుడి చేతిలో అద్భుత ఆయుధం ఓటు. ఓటు అనే వజ్రాయుధంతో సమర్థ నాయకులను ఎన్నుకుంటేనే ఉత్తమ సమాజాన్ని నిర్మించవచ్చు. ఓటు అమ్ముకుంటే ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించినట్లే. ప్రశ్నించే హక్కును ఐదేళ్లు కోల్పోయినట్లే. ఏడాదికి 365 రోజులు లెక్కన ఐదేళ్లకు 1,825 రోజులు. ఒక్కో ఓటుకు రూ.2 వేలు తీసుకుంటే రోజుకు దక్కేది రూ.1.09 పైసలే. ఓటుకు రూ.3 వేలు తీసుకుంటే రోజుకు దక్కేది రూ.1.64 పైసలు.రూ.4 వేలు తీసుకుంటే దక్కేది రూ 2.19 పైసలు.రూ.5 వేలు తీసుకుంటే దక్కేది రూ.2.73 పైసలన్నమాట. ఓటరన్నా నోటుకు ఓటు అమ్మితే ఐదేళ్లు ప్రగతి అధోగతేనని మరవద్దు. నిజాయితీగా ఓటేస్తే నిర్భయంగా ప్రశ్నించవచ్చు.

వీరంపల్లిలో సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరామర్శ

విశాలాంధ్ర -మనుబోలు:మనుబోలు మండలం,వీరంపల్లి పంచాయతీ, కొండుపాలెం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో చనిపోయిన పేద తెలుగుదేశం కార్యకర్తలు అయినా శేషం రాగమ్మ, తాళ్లూరు రమణమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయా కుటుంబాలకి ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి వచ్చిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఆయన వెంట ఉన్న మనుబోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, వీరంపల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

ఇంటూరి సమక్షంలో టీడీపీలో భారీ చేరికలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణం 5 వ వార్డు బృందావనం ప్రాంతానికి చెందిన పలు బీసీలు, ఎస్టీ కుటుంబాలు సోమవారం రాత్రి వైసీపీ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వ రావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.. వారందరికీ నాగేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు.నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ దుర్మార్గాలను వ్యతిరేకిస్తూ టిడిపిలో చేరటం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని... అలాగే పాత, కొత్త నాయకులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి దోహదపడాలని సూచించారు. కష్టపడిన వారందరికీ రాబోయే ప్రభుత్వంలో గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వ రరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, వార్డు అధ్యక్షుడు దాసరి ప్రమోద్, గేరా నరేష్, కోటేశ్వరరావు భాను చంద్రావు, జంగాల రాఘవ నాయకులు పాల్గొన్నారు.

ప్రవేశపరీక్షలో సత్తాచాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-అనంతసాగరం : మండలంలోని లింగంగుంట గ్రామంలో ఎస్సీ పాఠశాల విద్యార్థులు మార్చ్ 10వ తేదీన ఏపీ డా'అంబేద్కర్ గురుకుల విద్యా సంస్థవారు నిర్వహించిన ఐదవ తరగతి ప్రవేశ పరీక్షల్లో పాఠశాల నుండి దరఖాస్తు చేసిన 6 మంది విద్యార్థులు వివిధ గురుకులాల్లో సీట్లు సాధించారని పాఠశాల హెడ్మాస్టర్ పి అల్లాబక్షు తెలిపారు. విద్యార్థులైన ఎం ప్రనవి ఎస్ శ్రావ్య ఎన్ సాహితీ కే మహేంద్ర బి.ఆర్ వినయ్ ఎంపీ మోనిష్ గురుకులాల్లో సీట్లు సాధించారని సహకరించిన లైబ్రరీయన్ నారాయణ ఎంఈఓ ఎంఈఓ 1 బాలకృష్ణ ఎంఈఓ 2 ప్రభాకర్ రెడ్డి మరియూ ఉపాధ్యాయ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

బండపాలెం రాజేష్‌కు బ్రహ్మరథం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని బండపాలెం ఇంటూరి రాజేష్ కు బ్రహ్మరథం పట్టింది. మంగళవారం సాయంత్రం ఇంటింటికి మీ రాజేష్ కార్యక్రమంలో భాగంగా ఆయనను బండ పాలెం లో ఉన్న అభిమానులు, కార్యకర్తలు నాయకులు విశేషంగా ఆదరించి పూల వర్షం కురిపించారు. అడుగడుగునా కర్పూర హారతులు పడుతూ, మహిళలు ఉత్సాహంగా రాజేష్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజా సంక్షేమం కోసం నిరంతరాయంగా పాటుపడతానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజేష్ అభిమానులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేమిరెడ్డి దంపతుల సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కోవూరు నియోజకవర్గం, రేబాల పంచాయతీలో వైసీపీకి చెందిన ముఖ్య నాయకులు ఏటూరు శివ రామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 100 మంది నాయకులు టీడీపీలో చేరారు. మంగళవారం రేబాల వెళ్లిన రాజ్యసభ సభ్యులు, నెల్లూరు పార్లమెంట్‌టీడీపీ-జనసేన- బీజేపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలుగు దేశం పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రేబాల, నాగమాంబాపురం గ్రామాలకుచెందిన ముఖ్య నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూస్థానిక నాయకులందరూ ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉం దన్నారు. తెలుగుదేశంపార్టీలో గ్రామాలకు గ్రామాలే చేరుతున్నా యని, వచ్చే ఎన్నికల్లో విజయం ఖాయమన్నారు.భవిష్యత్తులోనూ ఇంకా చేరికలు కొనసాగు తాయనిస్పష్టంచేశారు. కోవూరుఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిమాట్లాడుతూ అన్ని వర్గాల సమన్వ యంతో మంచి కార్యక్రమం నిర్వహించినందుకు ఆనందంగా ఉందన్నారు.టీడీపీలో చేరికలు ఇంకా పెరుగుతాయన్నారు. పాత, కొత్తనాయకులు కలిసి ముందుకు సాగడం చాలాశుభపరిణామ న్నారు. ప్రతి ఒక్కరూ ఇదే విధంగా సాగితే ఎలాంటి ఇబ్బందులు రావన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సూరాశ్రీనివాసులు రెడ్డి,బత్తల హరికృష్ణ, పుట్టాసుబ్రహ్మణ్యం నాయుడు, ఎంపీ శేషయ్య, మాజీ ఎంపీటీసీ సుధాకర్, బుచ్చి కార్పొరేటర్‌కళ్యాణ్, పురుషోత్తం, ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ దాహార్తి తీరుస్తున్న మట్ల సోదరులు

విశాలాంధ్ర - ఉదయగిరి : పట్టణంలోని వేసవిలో నీటి ఎద్దడి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది ఈ నేపథ్యంలో పలు కాలనీలో నీరు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకున్న ఉదయగిరి కి చెందిన మట్ల బ్రదర్స్ రామ లక్ష్మణులు నీటి కొరత లేకుండా సొంత ఖర్చులతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తూ పట్టణ ప్రజల మన్ననలు పొందుతున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ మరి మన్నేటి వెంకటరెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి తాము కూడా ప్రజలకు ఎంతో కొంత సేవ చేయాలన్న ఉద్దేశంతో ఈ విధమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాళ్ళు కోరిన వెంటనే వారి ఇళ్లకు స్వయంగా ట్యాంకర్లను తీసుకెళ్లి నీటిని సరఫరా చేస్తున్నట్లు వివరించారు కోరిన వెంటనే నీటిని అందించిన మట్ల బ్రదర్స్ కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

మానవత్వం చాటిన ఎస్ఐ

విశాలాంధ్ర-అనంతసాగరం : మండలంలోని పీకే పాడు ఇసుక రీచ్ వద్ద ద్విచక్ర వాహనం ప్రమాదఘటన చోటుచేసుకుంది. అటువైపు వెళ్తున్న పాదచారులు సోమశిల పోలీసులకు సమాచారం అందించడంతో సోమశిల ఏరియా ఎస్సై సుబ్బారావు సంఘటన స్థలానికి చేరుకుని తీవ్ర గాయాలైన ద్విచక్ర వాహనదారున్ని ప్రథమ చికిత్స చేపించి 108 వాహనంలో క్షతగాత్రున్ని వైద్యశాలకు తరలించడంతో మానవత్వం చాటుకున్న ఎస్ఐ సుబ్బారావు పై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

మండల అధికారులతో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ సమావేశం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యా లయ సమావేశ హాలులో మంగళ వారం ఎన్నికల సరిళిని పరిశీలించి ఎన్నికల అధికారులు సూపర్‌వైజర్స్,బిఎల్ఓలతో జిల్లాకలెక్టర్ ఎం.హరినారాయణన్ సమావేశం నిర్వహించారు. వారికి ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పించారు. అధికారులు ఎన్నికల నియ మావళిని తూచాతప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని తెలియ జేసారు.అనంతరం రాపూరు సివికే గవర్నమెంట్ జూని యర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వీరితో పాటు వేంకటగిరి రిటర్నింగ్ అధికారి జాన్ సన్ అధికారులు పాల్గొన్నారు.

అర్చకునిపై దాడిని తీవ్ర ఖండన

ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

- మళ్ళీఇటువంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి

- స్కందపురి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఐ.వి నాగరాజారావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు, కాకినాడలో పెద్ద శివాలయంలోని ఇద్దరు అర్చకులను వైసీపీ నాయకుడు చేసిన దాడి చాలా దారుణమైన సంఘటన అని, ఇది వరకు గుడుల పైన దాడి చేసిన వారు ఇప్పుడు గుడిలో ఉన్న అర్చకుల పై దాడి చేయడం అది కూడా కాలితో తన్ని దవడ మీద కొట్టడం, ఇంత కన్నా దారుణం ఏమైనా ఉందా అని స్కందపురి బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు ఇప్పగుంట వెంకట నాగరాజా రావు, బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దాడి సంఘటనపై నాగరాజారావు ఆవేదన వ్యక్తం చేశారు.మనము ఏ నాగరికంలో ఉన్నామో కూడా అర్థం కాని పరిస్థితి ఇది అని, ఏది ఏమైనా దాడి చేసిన వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అది ఎలా ఉండాలి అంటే తిరిగి వేరొకరి వైపు కన్నెత్తి చూడాలి అన్న భయపడే విధంగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనికోసం బ్రాహ్మణ జాతి అంతా కలిసి ఎలాంటి కార్యాచరణ చేయడానికైనా సిద్ధంగా ఉంటామని అన్నారు. భక్తుల బాగోగులు భగవంతునికి చేరవేసి వారి సమస్యలు తొలిగిపోవాలని అర్చకులతో పూజలు నిర్వహిస్తూ ఉంటారన్నారు. అర్చకుల కాళ్ళు మొక్కే సంప్రదాయం హిందువులదని అన్నారు. అర్చకులపై దాడి చేయడం వారి పరాకాష్టకం నిదర్శనమని అన్నారు.దీనిని కందుకూరుబ్రాహ్మణ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా ఏప్రభుత్వం కానీ పార్టీలో నాయకులు లేక వారి అనుచరులు కానీ అర్చకులు పురోహితులు బ్రాహ్మల జోలికి వస్తే ఇకనుంచి తాట తీయటం పనిగా పెట్టుకుంటామని దేశవ్యాప్తంగా దేవాలయాలకు తాళాలు వేసుకుని అక్కడే నిరసనలు చేస్తాం అని హెచ్చరించారు.

బుర్రా మధుసూదన్‌ను గెలిపించి కందుకూరు అబివృద్ధికి తోడుగా నిలవండి: బుర్రా లక్ష్మీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : జగనన్న మాట జవదాటని వైయస్సార్ సిపి సైనికుడు మీ సేవకుడిగా వచ్చిన బుర్రా మధుసూదన్ యాదవ్ ను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి బుర్రా లక్ష్మీ 24వ వార్డు ప్రశాంతి కాలనీ లో జరిగిన ఇంటి ఇంటి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటు విజ్ఞప్తి చేశారు. మధుసూదన్ ను గెలిపించుకొనుట ద్వారా కందుకూరు నియోజకవర్గం అబివృద్ధి కి తోడుగా నిలవాలని కోరారు. నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి కి మద్దతు తెలిపి మీ అమూల్యమైన ఓటు వేయమని అభ్యర్థించారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాయి అని అన్నారు. మేలు జరిగితేనే ఓటేయ్యమన్న జగనన్నను గెలిపించి ప్రజా ప్రభుత్వం తిరిగి తెచ్చుకుందాం అని తెలిపారు ప్రచారం నిర్వహించారు. కాలనీ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ

సచివాలయం కన్వీనర్లు జిల్లా నాయకులు వార్డు నాయకులు ఆలూరి సుందర రావు జంగిలి చెంచయ్య, మహిళా నాయకురాలు బిరుదులు సంధ్యారాణి ఈశ్వరమ్మ రేఖ ఆదిలక్ష్మి కామాక్షి ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు